క్లుప్తంగా

ట్రాన్స్‌ఫార్మర్‌లో రాగి తీగ చోరీ


దుండగులు ధ్వంసం చేసిన ట్రాన్స్‌పార్మర్

మద్దిపాడు: మండలంలోని కాకర్ల గ్రామ శివారులో జగనన్న కాలనీలో ఏర్పాటు చేసిన 16 కేవీ ట్రాన్స్‌పార్మర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం రాత్రి ధ్వంసం చేసి అందులోని రాగివైరు అపహరించారు. విషయం తెలుసున్న విద్యుత్‌శాఖ ఏఈ రామకృష్ణారెడ్డి మంగళవారం సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ.. గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచరిస్తున్నా, లేదా కొత్త ఆటోలు, బండ్లు పరిసర ప్రాంతాలల్లో గమనించినా పోలీసులు లేదా విద్యుత్‌శాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని కోరారు. వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లు ఎవరివి వారు జాగ్రత్త చేసుకోవాలని సూచించారు.

హెచ్‌ఐవీపై జాగ్రత్త వహించాలి


మాట్లాడుతున్న ఇన్‌చార్జి హెచ్‌ఎం హరేరామ్

సింగరాయకొండ: చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని, ఎయిడ్స్ లాంటి ప్రాణాంతక వ్యాధులు కొనితెచ్చుకోవద్దని డ్యాప్క్యు లీడ్ ఎన్జీవో, మదర్ ల్యాండ్ సొసైటీ ప్రతినిధులు సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు హెచ్‌ఐవీపై అవగాహన కల్పించారు. హెచ్‌ఐవీ బాధితులతో గౌరవంగా మెలగాలని చెప్పారు. ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు హరేరామ్, సొసైటీ సిబ్బంది కె.నాగమణి, ఎ.సుభాషిణి, ఎం.వెంకట్రావు పాల్గొన్నారు.

ఆలయానికి వాటర్ ఫ్రిజ్ వితరణ


ఆలయ ఈఓకు వాటర్‌ఫ్రిజ్ అందజేస్తున్న దాత వెంకటేష్

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణ స్వామి ఆలయానికి పామూరుకు చెందిన ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ వాటర్ ఫ్రిజ్‌ను ఆలయ ఈఓ శ్రీగిరిరాజుకు అందజేశారు. ఈఓ మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు చల్లని తాగునీరు అందించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని దాతను అభినందించారు. కార్యక్రమంలో నీరుకట్టు నాయబ్‌రసూల్, పలువురు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై ఏపీడీ విచారణ

మద్దిపాడు: మండలంలోని కెల్లంపల్లి పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం పనులపై ఏపీడీ వెంకటస్వామి మంగళవారం విచారణ చేపట్టారు. పనుల్లో అవినీతికి పాల్పడ్డారని కలెక్టర్‌కు పలువురు గ్రామస్తులు వినతిపత్రం అందించడంతో ఆమె విచారణకు ఆదేశించారు. ఈ మేరకు పని ప్రదేశంలో విచారణ చేపట్టినట్లు ఏపీడీ తెలిపారు. రికార్డులు, మస్టర్లు పరిశీలించి, కూలీల వాంగ్మూలాన్ని రికార్డు చేసుకున్నామని, విచారణ నివేదికను డ్వామా పీడీకి సమర్పిస్తామని ఏపీడీ చెప్పారు. ఆయన వెంట ఏఈఓ రాంబాబు, ఫీల్డ్‌అసిస్టెంట్లు, కూలీలు ఉన్నారు.

కారు ఢీకొని గాయాలు


గాయపడిన శ్యామ్యూల్, సలోమి

ఉలవపాడు: ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి కారు వేగంగా ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారుడికి గాయాలయ్యాయి. జాతీయ రహదారిపై కరేడు ర్యాంపు వద్ద మంగళవారం ఈ సంఘటన జరిగింది. కందుకూరు మండలం ఓగూరు గ్రామానికి చెందిన తాటిపర్తి శ్యామ్యూల్, సలోమిలు ద్విచక్ర వాహనంపై కావలికి వెళ్తున్నారు. నెల్లూరు వైపు వేగంగా వెళ్తున్న కారు వెనుక నుంచి ఢీకొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 సిబ్బంది ఉలవపాడు సీహెచ్‌సీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గోవులను తరలించాలి

కందుకూరు: పట్టణంలో రోడ్ల వెంట సంచరించే గోవులను వాటి యజమానులు తీసుకెళ్లాలని, లేదంటే మున్సిపల్ సిబ్బంది ద్వారా గోశాలకు తరలిస్తామని మున్సిపల్ కమిషనర్ కేవీ శ్వారెడ్డి తెలిపారు. వచ్చే నెల 10వ తేదీలోగా పట్టణంలో రోడ్ల వెంట సంచరించే గోవులను ఇంటి వద్దే కట్టి వేసుకోవాలని సూచించారు. అలాగే 20వ తేదీ లోగా పందుల యజమానులు కూడా పందులను నివాస ప్రాంతాలకు దూరంగా తరలించే ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. లేకుంటే ప్రభుత్వ ఆదేశాల మేరకు వారిపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.



హెల్త్ సెంటర్లలో భద్రత పెంచాలి

గ్రామాల్లో హెల్త్ సెంటర్లకు ప్రహరీలు నిర్మించాలి. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్‌ఎంలు ప్రశాంతంగా విధులు నిర్వర్తించేలా సెక్యూరిటీ గార్డును నియమించాలి. కోల్‌కతాలో మహిళా వైద్యురాలిపై హత్యాచారం చేసిన దుండగులను కఠినంగా ఉండాలి. ఆస్పత్రుల్లో వైద్యులు, సిబ్బందికి పటిష్ట భద్రత కల్పించాలి.

– కె.రజిని, ఎంఎల్‌హెచ్‌పీ, పాతసింగరాయకొండ



డాక్టర్లకు భద్రత కల్పించాలి

ప్రభుత్వ వైద్యశాలల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలందించేందుకు రేయింబవళ్లు పనిచేస్తాం. ఒక్కోసారి రోగి బంధువులు మద్యం సేవించి అమర్యాదగా ప్రవర్తిస్తారు. ఇలాంటి వారి ప్రవర్తనతో మహిళా డాక్టర్లు, ఏఎన్‌ఎం, ఆశాలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు అడపా దడపా వైద్యశాలకు వస్తే వైద్యులు, సిబ్బందిలో కొంత ధైర్యం వస్తుంది.

– డాక్టర్ నందిరెడ్డి మురళి, పీహెచ్‌సీ, సీఎస్‌పురం




రోడ్లపైన విస్తరించిన చెత్త ప్రజల ఇబ్బందులు


చెత్త పాయింట్‌లో కదలని చెత్త



చెత్తతో నిండిన ట్రాక్టర్‌లోనే మరింత లోడ్ చేస్తున్న దృశ్యం

- కనిగిరిలో అధ్వాన్నంగా పారిశుధ్యం..
- విజృంభిస్తున్న వైరల్ జ్వరాలు
- వీధుల్లో చల్లని బ్లీచింగ్..
- పట్టణంలో తూతూమంత్రంగా ఫాగింగ్
- నిర్లక్ష్యంగా మున్సిపల్ అధికారులు

దుర్గంలో దోమకాటు..!


ఆస్పత్రిలో జ్వరాలతో చిన్నారులు




అధ్వాన్నంగా గ్రామాల్లో పారిశుధ్యం

కనిగిరి రూరల్:

కనిగిరి దుర్గంలో దుర్గంధం వెదజల్లుతూ ప్రజలు దోమ కాటుకు గురవుతున్నారు. ఏ వీధి చూసినా ఏముంది గర్వకారణం అన్నట్లు కనిగిరి మున్సిపాలిటీల్లోని 20 వార్డుల్లో పారిశుధ్య సమస్య వెక్కిరిస్తోంది. తక్షణ పారిశుధ్య పనులు, కచ్చా డ్రైన్ల ఏర్పాటు, చెత్త తొలగింపు వాహనాల కొనుగోలు.. చెత్త ట్రాలీల పెంపు పారిశుధ్య సామగ్రి కొనుగోలు, ఫాగింగ్ మిషన్ల కొనుగోలుపై దృష్టి సారించాల్సిన మున్సిపల్ అధికారులు ఆ వైపుగా అడుగులు వేయడం లేదు. ఫలితంగా పట్టణంలోని పుర వీధుల్లో పారిశుధ్య సమస్య తిష్ట వేసింది. అధ్వాన్న పారిశుధ్యంపై ప్రజాప్రతినిధులు సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

కనిగిరి మున్సిపాలిటీలో 20 వార్డులు, సుమారు 14,635 కుటుంబాలు, 14వేల గృహాలు, 55 వేల మంది జనాభ ఉన్నారు. మున్సిపాలిటీలో 100 మంది పారిశుధ్య సిబ్బంది ఉన్నారు. నిత్యం కనిగిరి మున్సిపాలిటీ నుంచి సుమారు 15 మెట్రిక్ టన్నుల తడి, పొడి చెత్త ఉత్పన్నం అవుతున్నట్లు నివేదికలున్నాయి. అయితే పట్టణ జనాభ పట్టణ విస్తీర్ణానికి అనుగుణంగా పారిశుధ్య సామాగ్రి లేవు... అంతేగాక అధికారులు సైతం తదనుగుణంగా చర్యలు చేపట్టడం లేదనే విమర్శలు గుప్పుమంటున్నాయి.

చినుకు పడితే రోడ్లపై మురికి నీరు

పట్టణంలోని ప్రధాన వీధుల్లోని మురికినీటి కాలువలు చిన్నపాటి వర్షానికి రోడ్లపైకి మురికి నీరు వస్తున్నాయి. కాలువలు ఏళ్ల కాలం నాటి నుంచి శుభ్రం చేయక పోవడంతో కాలువల్లో చెత్త చెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.

వీలిన గ్రామాల్లో పరిస్థితి దయనీయం..

పట్టణంలోని విలీన గ్రామాల్లో పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. శంఖవరం, చింతలపాలెం, ఎస్సీ కాలనీ, కాశిరెడ్డి కాలనీ, దేవాంగ నగర్, టకారిపాలెం, మాచవరం, బీసీ కాలనీల్లో కనీస వసతులు మృగ్యంగా మారాయి. గ్రామాల్లో కనీసం కచ్చా డ్రైన్ల ఏర్పాటుకు కూడా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోక పోవడంతో మెజార్టీ ప్రాంతాల్లో రోడ్లపైనే మురికినీటి ప్రవహిస్తూ దోమల ఆవాస కేంద్రాలుగా మారాయి.

కదలని చెత్త..

కనిగిరి పట్టణంలో ప్రతి రోజు సుమారు 13 నుంచి 15 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోంది. అయితే తదనుగుణంగా చెత్త సేకరణకు వాహనాలు, సిబ్బంది లేక పోకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడే ఉంది. దుర్వాసన వెదజల్లుతూ ప్రజలకు తీవ్ర అసౌకర్యాలను కల్గుచేస్తోంది. కుక్కలు, పందులు వాటిని రోడ్లపై లాగి తీవ్ర అసౌకర్యం కల్గిస్తున్నాయి. ఉన్న ఒకట్రెండుట్రాక్టర్లలోనే పరిమితికి మించి చెత్త లోడింగ్ చేస్తుండటంతో రోడ్ల వెంట చెత్త వ్యర్థాలన్నీ కింద పడుతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారు. చెత్త డంపింగ్ పాయింట్‌ల వద్ద మున్సిపల్, శానిటరీ, సచివాలయ సిబ్బంది పర్యవేక్షణ లేదంటే అతిశయోక్తి కాదు.

రోగాల బారిన చిన్నారులు, ప్రజలు

ప్రస్తుత వాతావరణం మార్పుతో పాటు.. తదనుగుణంగా పట్టణంలో పారిశుధ్యం అధ్వాన్నంగా మారడంతో ప్రజలు, ప్రత్యేకించి చిన్నారులు వ్యాధుల బారిన పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో చిన్నారులు వైరల్ జ్వరాలతో, డయేరియాలతో చికిత్సలు పొందుతున్నారు. సుమారు 16 టన్నుల బ్లీచింగ్ పౌడర్‌ను కొనుగోలు చేసినట్లు అధికారులు నివేదికల్లో చూపుతున్నా వార్డుల్లో వాటిని ఎక్కడ చెల్లుతున్నారనేది స్థానిక ప్రజా ప్రతినిధులకే తెలియదంలే అతిశ యోక్తికాదు. ఇక ఫాగింగ్ కార్యక్రమం పట్టణంలో మమ అనిపిస్తున్నారు. ఫలితంగా చిన్నారులు, ప్రజలు దోమకాటుకు గుర్తై.. రోగాల బారిన పడుతున్నారు.

హెల్మెట్ వాడకంతో రక్షణ


కనిగిరిలో మాట్లాడుతున్న డీఎస్పీ రామరాజు


సింగరాయకొండలో ర్యాలీలో పాల్గొన్న సీఐ హజరత్తయ్య


హెల్మెట్ వినియోగంపై సూచనలిస్తున్న ఎస్సై రమేష్‌బాబు


పామూరులో అవగాహన ర్యాలీలో సీఐ భీమానాయక్


హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై

సీఎస్‌పురం(పామూరు): ద్విచక్రవాహన దారులు విధిగా హెల్మెట్ వాడి ప్రమాదాల నుండి రక్షణ పొందాలని ఎస్సై బి.ప్రేమ్‌కుమార్ అన్నారు. సీఎస్‌పురంలో మంగళవారం సాయంత్రం హెల్మెట్ వాడకంవల్ల ప్రయోజనాలు, వాడకపోతే నష్టాలపై వివరిస్తూ అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ హెల్మెట్ ధరించకుండా ద్విచక్రవాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. హెల్మెట్ ధరించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రమాదాల్లో యజమాని మృత్యువాత పడితే కుటుంబం మొత్తం కష్టాలపాలవుతుందని గ్రహించాలన్నారు.

కనిగిరి రూరల్: వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని కనిగిరి డీఎస్పీ రత్నాకరం రామరాజు అన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కనిగిరిలో హెల్మెట్ అవగాహన సదస్సు, బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక చర్చి సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో డీఎస్పీ ఆర్ రామరాజు మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం భారం కాదని, బాధ్యత అని గుర్తు చేశారు. హెల్మెట్‌ను ధరించడం వల్ల ప్రాణ రక్షణ కల్గుతుందని వివరించారు. సీఐ ఎస్‌కే ఖాజావలి మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనల గురించి వివరించారు. రోడ్డు భద్రతా నిబంధనలను తెలియజేశారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ వాహనదారుల శిరస్సుకు హెల్మెట్ రక్షణ కవచం లాంటిదన్నారు. మోటార్ వాహన చట్టాల గురించి అవగాహన కల్పించారు. రోడ్డు నిబంధనలు పాటించని వారికి జరిమానా, శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. ఎస్సై శివ నాగరాజు, పోలీస్ సిబ్బంది, పారాలీగల్ వలంటీర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మంద్రు రమేష్ బాబు, నవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పామూరు: ద్విచక్రవాహన దారులు విధిగా హెల్మెట్ ధరించాలని సీఐ ఎం భీమానాయక్ అన్నారు. పామూరులో మంగళవారం సాయంత్రం హెల్మెట్ వాడకంవల్ల ప్రయోజనాలు, వాడకపోతే నష్టాలపై వివరిస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ హెల్మెట్ ధరించకుండా ద్విచక్రవాహన నడిపే వారిపై కేసులు నమోదుచేస్తామన్నారు. హెల్మెట్ ధరించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. అతివేగం అనర్థమని, నిర్దేశిత వేగంతోనే వాహనాలు నడపాలన్నారు. ఏఎస్సై ముల్లా, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసరావు, పలువురు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరిస్తే ప్రాణాలు సురక్షితం

సింగరాయకొండ: ద్విచక్ర వాహనాలు నడిపేటపుడు హెల్మెట్ ధరించాలని, ప్రమాదాలు సంభవిస్తే ప్రాణాలు రక్షించుకోవచ్చని సీఐ సీహెచ్ హజరత్తయ్య పేర్కొన్నారు. మండల కేంద్రమైన సింగరాయకొండలో మంగళవారం సాయంత్రం హెల్మెట్ వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ సెంటర్ నుంచి పాకల రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్, కందుకూరు రోడ్డు మీదుగా ప్రశాంతి థియేటర్ వరకు పోలీసులు హెల్మెట్ ధరించి అవగాహన కల్పించారు. ఎస్సై బి మహేంద్ర, సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

మద్దిపాడు: మద్దిపాడు బస్టాండ్ సెంటర్‌లో హెల్మెట్ వినియోగంపై ఎస్సై రమేష్‌బాబు మంగళవారం అవగాహన కల్పించారు. వాహనాదారులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ఆటోవాలాలకు కౌన్సెలింగ్ ఇచ్చారు. హెల్మెట్ ధరించకుండా బండిపై పెట్టుకుంటే ప్రయోజనం ఉండదనే విషయాన్ని గ్రహించాలని హితవుపలికారు. హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తే జరిమానా తప్పదని వాహనదారులను హెచ్చరించారు.

ప్రతిభా స్కాలర్‌షిప్‌నకు దరఖాస్తు చేసుకోవాలి


కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయీ బ్రాహ్మణ నాయకులు

కందుకూరు: ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన పేద నాయీబ్రాహ్మణ విద్యార్థులు జిల్లా ప్రతిభా అవార్డులు, ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని నాయీ బ్రాహ్మణ ఉద్యోగ సంఘం రాష్ట్ర కార్యదర్శి కరేటి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు కరపత్రాన్ని ఆవిష్కరించారు. అక్టోబర్ 6వ తేదీన ఒంగోలులోని కాపు కళ్యాణ మండపంలో నిర్వహించే పురస్కారాల కోసం విద్యార్థులు తమ దరఖాస్తులను ఒంగోలు నగరంలోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న రాఘవ బుక్ డిపోలో అందజేయాలని సూచించారు. నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు వల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ తమ కుటుంబం తరుపున రూ.5వేలు అందజేస్తామని ప్రకటించారు. పట్టణానికి చెందిన రియల్టర్ గోనుగుంట వేణు రూ.5,116లను అందించారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షుడు పిల్లుట్ల సుధాకర్, రాష్ట్ర వాయిద్య కళాకారుల సంఘం అధ్యక్షులు నిడమానూరు యలమందరావు, జిల్లా ఆర్‌ఎంపి, పీఎంపీ అసోసియేషన్ అధ్యక్షుడు ద్రోణాదుల సింగయ్య, కందుకూరు రిటైర్డు డిప్యూటీ డీఈఓ మున్నంగి రాంబాబు, రాచపూడి శంకర్, కరేటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల విద్యార్థినుల ప్రతిభ


తైక్వాండోలో పతకాలు సాధించిన మౌనిక


రేజ్లింగ్‌లో పతకాలు సాధించిన గురుకుల పాఠశాల విద్యార్థినులు

లింగసముద్రం: రాష్ట్రస్థాయి రేజ్లింగ్ పోటీల్లో, అంతర్జాతీయ తైక్వాండో పోటీల్లో మండలంలోని పెద పవని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచి బంగారు, సిల్వర్, కాంస్య పతకాలతో పాటు గ్రీన్‌బె బెల్ట్ సాధించినట్లు ప్రిన్సిపాల్ స్నేహలత తెలిపారు. పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న ఏ.మౌనిక విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో ఈ నెల 22, 23, 24 తేదీల్లో జరిగిన అంతర్జాతీయ తైక్వాండో పోటీలలో గ్రూప్-బిలో స్పైరింగ్‌లో సిల్వర్, గ్రీన్‌బెల్ట్ సాధించడంతో పాటు 33,37 కేటగిరి స్పైరింగ్‌లో కాంస్య పతకంతో పాటు కలర్ బెల్ట్ సాధించినట్లు తెలిపారు. అలాగే రాష్ట్రస్థాయిలో రేణిగుంటలో జరిగిన రేజ్లింగ్ పోటీల్లో పాఠశాలకు చెందిన డి.సమీరా బంగారు పతకం సాధించగా ఎం.మేఘన, పి.అనుదీవెన, డి.క్రాంతి, కె.లక్ష్మీప్రసన్నలు సిల్వర్ పతకాలు సాధించారు. జె.అలేఖ్య, జె, అక్షయ, బి.మహాలక్ష్మిలు కాంస్య పతకాలు సాధించినట్లు చెప్పారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పతకాలు సాధించిన విద్యార్థినులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు


పామూరులో ఉట్టికొడుతున్న యువకులు

పామూరు: శ్రీకృష్ణాష్టమి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మదన వేణుగోపాలస్వామి ఆలయంలో రుక్మిణి, సత్యభామా సమేత మదన వేణుగోపాలస్వామి మూలవిగ్రహమూర్తికి, పంచలోహ ఉత్సవమూర్తులకు అర్చకులు నారాయణం సత్యబాబుస్వామి అభిషేకం చేసి అనంతరం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం సమయంలో ఆలయం వద్ద వేడుకగా ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రుక్మిణి, సత్యభామా సమేత మదనవేణుగోపాలస్వామి పంచలోహ విగ్రహమూర్తులకు ఆలయ ఉత్సవం మేళతాళాల నడుమ ఘనంగా సాగింది. దేవస్థాన చైర్మన్ గుర్రం వెంకటేశ్వర్లు, సభ్యులు పసుపులేటి రఘురాం, మాజీ చైర్మన్ కనమర్లపూడి బాల గురునాథం, భక్తులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని ఆనికాలపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. హెచ్‌యం భారతి, ఉపాధ్యాయురాలు అలేఖ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

పొగాకు అత్యధిక ధర రూ.359

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం అత్యధిక ధర కేజీ రూ.359 పలికింది. తూర్పునాయుడుపాలెం, కాకుటూరివారిపాలెం గ్రామాల రైతులు 1056 బేళ్లను వేలానికి ఉంచగా 984 కొనుగోలయ్యాయి. కనిష్ట ధర రూ.205, సరాసరి ధర రూ.297.21 పలికింది.

కొండపి(సింగరాయకొండ): కొండపి పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం సరాసరి ధర కేజీ రూ.311.69 పలికిందని నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. చిన్నవెంకన్నపాలెం, వెన్నూరు గ్రామాల రైతులు వేలానికి 1006 బేళ్లు తీసుకురాగా 943 బేళ్లు కొనుగోలయ్యాయి. ఎ గరిష్ట ధర కేజీ రూ.358, కనిష్ట ధర రూ.195 పలికింది.

సంతకం పెడతావా లేదా..?

-పాఠశాల స్వీపర్‌కు ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలి బెదిరింపులు

ఉలవపాడు: కూటమి నేతల బెదిరింపులకు వంతపాడుతూ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లపై ప్రధానోపాధ్యాయులు ప్రతాపం చూపుతున్నారు. వివరాల్లోకి వెళితే..భీమవరం మండల ప్రజాపరిషత్ ఆది ఆంధ్ర పాఠశాలలో కరేటి మేరమ్మ స్వీపర్‌గా పనిచేస్తుంది. పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు అనూష టీడీపీ నేతలు ఒత్తిడి చేశారన్న నెపంతో ఆమెను తొలగించేందుకు బెదిరింపులకు దిగింది. పాఠశాలలో స్వీపర్‌గా తప్పుకుంటున్నానని కాగితంపై సంతకం పెట్టాలని ఒత్తిడి చేసి బెదిరించింది. నిన్ను తీసివేసి ఆ స్థానంలో టీడీపీ వారిని పెట్టుకుంటామని చెప్పింది. దీంతో మేరిమ్మకు ఏం చేయాలో తెలియక ఇంటికి వెళ్లి వస్తానని చెప్పి బయటకు వచ్చి కన్నీటి పర్యంతమైంది. మండలంలోని చాలా పాఠశాలల్లో ఇదే పరిస్థితి నెలకొంది. పాఠశాలలో మరుగుదొడ్లు శుభ్రం చేస్తూ వచ్చే నాలుగు రూపాయలతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్న వారిపై టీడీపీ నేతలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కక్ష కట్టడం ఏంటని మండిపడుతున్నారు.

డ్రగ్స్ విక్రయిస్తే కఠిన చర్యలు

సీఎస్‌పురం(పామూరు): డ్రగ్స్ విక్రయించినా, వినియోగించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ ఎం భీమానాయక్ హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఎస్సై బి.ప్రేమ్‌కుమార్ అధ్యక్షతన మండలంలోని సర్పంచ్‌తో సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ పట్టణాల నుంచి గ్రామీణ ప్రాంతాలకు సైతం గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయం, వినియోగం విస్తరిస్తున్నందున యువత చెడుమార్గాలు పడుతున్నారన్నారు. పంచాయతీలో ప్రథమ పౌరులైన సర్పంచ్‌లు గ్రామాల్లోకి గంజాయి, ఇతర మత్తు పదార్థాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో పేకాట, కోడిపందేలు, నాటుసారా, బెల్టుదుకాణాలు నిర్వహిస్తుంటే సమాచారం ఇవ్వాలన్నారు. సమావేశంలో సర్పంచ్‌లు మద్రి రామయ్య, ముప్పాళ్ల శ్యామల, చీర్లదిన్నె రాధ, పలువురు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీఐ భీమానాయక్

శుభకార్యాలకు హాజరైన దద్దాల



హనుమంతునిపాడు: వైఎస్సార్ సీపీ బీసీ నాయకుడు కేతిబోయిన వెంకటకాశయ్య నూతన గృహ ప్రవేశ వేడుకల్లో వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: మండలంలోని పలు వివాహ వేడుకల్లో వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మంగళవారం పాల్గొన్నారు. జమ్మలమడకలో దుద్దేల కోటిరెడ్డి, వెంగమ్మ కుమారుడు బ్రహ్మరెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించారు. జెడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి, సర్పంచ్ పాశం కొండయ్య, స్వర్ణ ఏడుకొండలురెడ్డి, ఆదినారాయణరెడ్డి, వాకుమళ్ల రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.